


మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల /నారాయణపేట


# ఈసారి కాంగ్రెస్‌దే అధికారం..

**మంత్రి కెటిఆర్ ఆశాలకు ఎందుకు హామీ ఇవ్వలేదు**

**కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ అభ్యర్థి జడ్పీ చైర్‌పర్సన్ సరిత**

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని స్మృతివనం దగ్గర ఉప్పేరు, అర్బన్, ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తల ఆధ్వర్యంలో చేపట్టిన 6వ రోజు నిరవధిక సమ్మెలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్‌పర్సన్ సరిత మద్దతు తెలిపారు. ఆశా కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమ్మెను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆశాలకు పరీక్షలను వెంటనే రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకనుగుణంగా ఇస్తున్న పారితోషికాలను రూ 18 వేలకు పెంచి ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని న్యాయమైన డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లాలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆశా కార్యకర్తల డిమాండ్‌ను పట్టించుకోకుండాపోవడం ఏమిటాని మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమాగా మాట్లాడే కెటిఆర్ ఆశాలకు ఎందుకు హామీ ఇవ్వలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సునిత, పద్మ, నాగప్రమీల,జయలక్ష్మి, శ్వేత, శ్రీదేవి, కవిత, అబేద, నర్సింగమ్మ, వరలక్ష్మి, లక్ష్మి, సుగుణమ్మ, సరోజ, చంద్రకళ పాల్గొన్నారు.



ఆశాలకు మద్దతుగా మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్

## నేడు పాలమూరుకు ప్రధాని..!

- భూత్పూర్‌లోని అమిస్తాపూర్‌లో బహిరంగ సభ
- భారీ బందోబస్తు చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం
- లక్షకుపైగా జనాలకు తరలించేందుకు ప్లాన్
- రూ.13వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపను
- సభా ఏర్పాట్లు పరిశీలించిన బీజేపీ నేతలు, అధికారులు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు పాలమూరులో పర్యటించనున్నారు. ఈమేరకు జిల్లాలోని రూ.13,545 కోట్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రోడ్డు,రైలు, పెట్రోలియం, ఉన్న విద్యకు సంబంధించిన వివిధ పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేయనున్నారు. మునీ రాబాద్-మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల్లో భాగమైన కృష్ణా- జక్లేర్ రైల్వే లైన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. రూ.2601 కోట్ల విలువైన కర్ణాటక -చర్లపల్లి హెచ్‌సీఎల్ ఎల్‌పీజీ పైప్ లైన్‌ను జాతికి అంకితం చేయనున్నారు. రూ.2,457కోట్లతో నిర్మించిన సూర్యాపేట -ఖమ్మం ఫోర్‌లైన్ ప్రారంభించనున్నారు. వీటితో పాటు సెంట్రల్ యూనివర్సిటీలోని పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నారు. ఈమేరకు భూత్పూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు పార్టీ నేతలు చర్యలు తీసుకున్నారు.



**మోడీ పర్యటన షెడ్యూల్..**

- అక్టోబర్1న మధ్యాహ్నం 1:30గంటలకు ప్రత్యేక విమానంలో మోడీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు.
- అక్కడి నుంచి హెలీక్యాప్టర్‌లో బయలు దేరి 2:05గంటలకు పాలమూరు చేరుకుంటారు.
- 2:50గంటల వరకు పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
- మధ్యాహ్నం 3గంటలకు బీజేపీ నిర్వహిస్తున్న సమరభేరీ సభలో ప్రసంగించనున్నారు. సాయంత్రం 4:45గంటలకు హెలీక్యాప్టర్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ బయలుదేరుతారు.

**భారీ బందోబస్తు..** భూత్పూర్ పట్టణ శివారులోని ఐటిఐ గ్రౌండ్స్‌లో ప్రధా ని నరేంద్రమోడీ పాలమూరు ప్రజాగర్జనకు పోలీస్ యంత్రాంగం భారీ బం దోబస్తు చర్యలు ఏర్పాటు చేసింది. 7మంది ఎస్పీలు, 8మంది అడిషనల్ ఎస్పీలు, 18మంది డీఎస్పీలు, 55మంది సీఐలు, 170మంది ఎస్సైలు, 1640 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు విధుల్లో ఉండ నున్నారు. ఈమేరకు మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈమేరకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, ఇత ర నేతలు సభా ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ నుంచి జాతీయ నాయ కులు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో పాటు రాష్ట్ర నాయకులు శాంతకుమార్,ఎగ్గని,సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారితో నాయకులు జయశ్రీ తదితర నేతలు సభాస్థలిని సందర్శించి పర్యవేక్షించారు.

## తెలంగాణ ప్రభుత్వంలో..

# మైనార్టీలకు పెద్దపీట..!

**నారాయణపేట జిల్లాలో పర్యటించిన**

**హోంమంత్రి మహమ్మద్ అలీ**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభాలు,**

**శంకుస్థాపనలు చేసిన మహమ్మద్ అలీ**

**మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపణీ**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 30 ప్రభాత వార్త :** తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేసి అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నదని రాష్ట్ర హోం, జైళ్లు, అగ్నిమాపక శాఖ మంత్రి మహమ్మద్ అలీ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపనలు చేశారు. మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణ శంకుస్థాపన రూ. 5 లక్షలు, నారాయణపేట వార్డు 10లో బిబి దర్గా స్మశాన వాటిక కంపౌండ్ గోడ రూ. 25 లక్షలు, ఎక్లాస్‌పూర్, ఎకో పార్కుకు రూ. 19.92 లక్ష్యాలతో పర్యావరణ విద్యా మందిరం, ఎకోపార్కు కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించి ప్రారంభించారు. అనంతరం అంజన గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం కెసిఆర్‌తోఫా, ఖవాతిన్ కా భరోసా పథకం బహిరంగసభలో మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభి



మాట్లాడుతున్న మంత్రి మహమూద్ అలీ

వృద్ధి సాధిస్తుందని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటున్నదని అన్నారు. విద్యార్థులకు విదేశీ విద్య కొరకు రూ 20 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అందజేసి ఇంటి పెద్దన్నలా ముఖ్యమంత్రి అండగా ఉన్నారని అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు తెలిపారు. నీటికోసం మహిళలు కష్టపడకుండా ఇంటింటికి నల్ల నుంచి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు రాష్ట్ర వ్యాప్తంగా అందజేస్తున్నట్లు తెలిపారు. సెక్రెటేరియట్‌లో ఐదు కోట్లతో మజీద్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇమామ్ మౌజమ్‌లకు ప్రతినెల జీతాలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇక ఇమామ్, మౌజంలకు కొత్త వారికి కూడా మంజూరు చేస్తామని, జిల్లాలో కుల మతాలకతీతంగా జీవిస్తున్నారని జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వం ముందంజలో ఉంటుందన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైరన్ ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో జరుగుతున్నదని ముఖ్యంగా ముస్లిం మైనార్టీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. 2106మందికి నారాయణపేట షాదీముబారక్ ద్వారా 20కోట్ల ఖర్చు చేసినట్లు తెలిపారు. నారాయణపేట జోన్ సేఫ్ జోన్‌గా ఉందని జిల్లాకు 2 కోట్ల నిధులు తెచ్చిన ఏకైక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇంకా అదనంగా మైనార్టీ సబ్సిడి కొరకు 100 కోట్ల బడ్జెట్ సీఎం మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా గంగా జమున తహజీబ్లా ఉంటుందని అన్నారు. గత పదిసంవత్సరాలుగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని శాంతి యుత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి వారికి విద్యాభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కళాశాల వచ్చాని చిల్డ్రన్స్ ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో నారాయణపేట ఎలా ఉండేది ప్రస్తుతం పది సంవత్సరాల కాలంలో ఎంత అభివృద్ధి చెందిందని అన్నారు. బీద మహిళలను దృష్టిలో ఉంచుకుని ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రం అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి ఎంతో ఉందన్నారు. పేదవానికి అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అనంతరం 200ల మంది మహిళలకు కుట్టు మిషన్లు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్పీ ఛైర్మన్ వనజ ఆంజనేయులు, మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ, వైస్ ఛైర్మన్ హరినాథ్‌రావు, ఎంపిపిలు, జడ్పీటిసిలు, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహ్మద్ అలీ



కుట్టు మిషన్లు అందజేస్తున్న మంత్రి మహమూద్ అలీ

## కల్తీమద్యం అమ్మేవారిపై ఉక్కుపాదం మోపుతాం..!

**ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు**

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కల్తీ మద్యం అమ్మే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎంతటి వారినైనా విడిచిపెట్టేది లేదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎస్‌విఎస్ ఆసుపత్రి వెనక నూతనంగా నిర్మించిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గతంలో మద్యం అమ్మకందారులు, లైసెన్స్‌దారులు డూప్లికేట్ మద్యం కంపెనీలు ఏర్పాటు చేసి కల్తీమద్యం కల్లును అమ్మి ప్రజల జీవితాలతో చెలగాటమాడటమే కాకుండా వారి జేబులు నింపుకున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత గీత కార్మికుల సంక్షేమంతో పాటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మద్యం అమ్మకాలను కట్టుదిట్టం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది కృషివల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్నారని తెలిపారు. అన్ని శాఖలకు గౌరవం దక్కిన విధంగానే ఎక్సైజ్‌శాఖకు గౌరవం వచ్చేలా చర్యలు తీసుకున్నామని రాష్ట్రంలో అన్ని కులవృత్తులను కాపాడుతున్నామని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయం అందరికి అందుబాటులో ఉండే విధంగా నియమించామని, తాగునీరు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ప్రశాంత వాతావరణంలో నెలకొల్పామని తెలిపారు. ఎక్సైజ్ కార్యాలయం పక్కనే భవిష్యత్తులో అతిథి గృహం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్సైజ్‌శాఖ రాబోయే కాలంలో మరింత అప్రమత్తంగా పని చేయాలని అన్నారు. ఐదేళ్లలో ఎన్ని ఇబ్బందులు, అవాంతరాలు వచ్చినా శాఖలో అందరికి పదోన్నతులు, బదిలీలు, అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, ఎస్పీ కె. నరసింహా, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య, ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ దత్తురాజ్‌గౌడ్, ఎక్సైస్ సూపరింటెండెంట్ సైదులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, డిసిసిబి ఇంఛార్జి అధ్యక్షులు కోరమోని వెంకటయ్య, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, కౌన్సిలర్లు వనజ, కట్ట రవికిషన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ సిఐ వీరారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎక్సైజ్‌శాఖ కార్యాలయం ప్రారంభంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, డిసి, సూపరింటెండెంట్

# క్షమాపణ చెప్పి అడుగు పెట్టాలి..

**పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి**

**కృష్ణా జలాల వాటా తేల్చాలి**

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఏ చిన్న అవకాశం దొరికినా తెలంగాణపై విషం చిమ్మే ప్రధాని మోడీకి పాలమూరుపై పాదం మోపే అర్హత లేదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ దుయ్యబట్టారు. భూత్పూర్‌రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇప్పుడు ప్రధాని పాల్గొంటున్న బహిరంగ సభ వేదికగానే పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ప్రకటించారని, ఆ హామీ నెరవేర్చకుండానే ఇప్పుడు మరోసారి ఇక్కడికి ఏం మొహం పెట్టుకుని వస్తున్నారో చెప్పాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే ఈ గడ్డపై అడుగు పెట్టాలన్నారు. కులం, మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా ప్రశాంతంగా ఉన్న పాలమూరును అల్లకల్లోలం చేసేందుకు వస్తున్నారా మోడీ అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని అడిగిన సందర్భంలో ఇకపై ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వబోమని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన బిజెపిసర్కారు వెంటనే తెలంగాణకు ఎగువన ఉన్న కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు మాత్రం జాతీయ హోదా ఇచ్చిందన్నారు. చీకట్లో తెలంగాణ ఏర్పాటు చేశారని, తల్లిని చంపి బిడ్డకు జన్మనిచ్చారని ఇలా అనేక విధాలుగా మోడీ ఈ ప్రాంతంపై అక్కసును వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఇటీవలే పార్లమెంట్‌లోను తెలంగాణ పుట్టుకపై మోడీ మరోసారి విమర్శలు చేశారు. తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించిన వ్యక్తికి ఈ గడ్డపై ఏం పని అని ప్రశ్నించారు. సమైక్య రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తి చేసి సాగు,తాగునీరు అందించిన ఘనత మాది అన్నారు. కానీ ప్రజల సమక్షంలో జాతీయ హోదా హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 157మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన బిజెపి సర్కారు తెలంగాణకు ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారని మంత్రి ఫైరయ్యారు. పార్లమెంట్ సాక్షిగా మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను మీరే మెచ్చుకుంటారు. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రులంతా ఇక్కడి పథకాలను పొగుడుతారు. బయటకు వచ్చి కెసిఆర్‌ను తిడతారు. ఇదేనా మీ ద్వంద్వనీతి అని ప్రశ్నించారు. భాజపా పాలిత 19 రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న ఒక్కపథకం అయినా అమలు అవుతున్నాయా చెప్పాలన్నారు. ఈ గడ్డపై కాలు పెట్టేముందు ప్రధానమంత్రి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో తీర్మాణం చేసిన బిసి,ఎస్సీ తదితర బిల్లులకు ఆమోదం తెలపాలని మంత్రి డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన ప్పటినుండి పెండింగ్‌లో ఉన్న కృష్ణాజలాల పంపిణీ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జడ్పీ వైస్‌ఛైర్మన్ యాదయ్య, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, బిఆర్‌ఎస్‌వి రాష్ట్రఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, రాములు, ఎంపిపి బాలరాజు, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## అన్ని మండలాల వారిగా రిపోర్టు పంపాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** జిల్లాలో సర్వీసు ఓటర్ల జాబితా ఫారం 6కు సంబంధించి రిజెక్ట్ అయిన వాటి వివరాలు అన్ని మండలాల వారిగా రిపోర్టు పంపాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తహసిల్దార్‌ను ఆదేశించారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్‌ల సమావేశం నిర్వహించి జిల్లాలోని సర్వీస్ ఓటర్ల జాబితా, ఇఆర్‌ఓ నెట్‌లో ఫారం 6లో రిజెక్ట్ అయిన కేసులను చెక్ చేసుకోవాలని ఫారం 6,7,8 రిజెక్ట్ అయిన వాటి వివరాలు ఎందుకు రిజెక్ట్ అయ్యాయో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజెక్ట్ అయిన ఫారాలలో అర్హత ఉండి ఎందుకు రిజెక్ట్ అయిందో వాటి వివరాలు పొందుపరచాలన్నారు. ఫారం 6,7,8 మరోసారి తనిఖీ చేసుకుని బిఎల్‌ఓలు పూర్తి సమాచారం నమోదు చేయాలన్నారు. అన్ని ఫారాలకు సంబంధించిన వివరాలు, రిజెక్ట్ అయినవారి పూర్తి వివరా లు ఆధారాలతో పాటు అందుబాటులో ఉంచుకోవాలన్నా రు. ఎన్ని ఫార్మ్6 రిజెక్ట్ అయినవి, ఓటరు జాబితాను క్రాస్ చెకింగ్ నిర్వహించి ఈఆర్వో లాగిన్‌లో పొందు పరచాలన్నారు. ధరని మాడ్యుల్స్‌పై మాట్లాడుతూ ఒక గ్రామము నుండి వచ్చిన పెండింగ్ దరఖాస్తులను సిబ్బంది స్థానికంగా ఉండి పంచనామా చేసి రిపోర్టు సబ్‌మిట్ చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, ఆర్డీఓ చంద్రకళ అన్ని మండలాల తహసిల్దార్‌లు , అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## నేడు కల్వకుర్తిలో మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటన...


**కల్వకుర్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి పూర వ్యపు నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వివిధ అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో నూతన మోడల్ పోలీస్ స్టేషన్ భవన ప్రారంభోత్సవం, కడ్తాల్ కేజీబీవీ కస్తూర్బా బాలికల పాఠశాల భవన ప్రారంభోత్సవం, ఆమనగల్లులో 50 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన, 10 కోట్లతో టీయూ ఎఫ్ఐడీసీ పనుల పైలాన్‌ఆవిష్కరణ, కల్వకుర్తిపట్టణంలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, కల్వకుర్తి పట్టణంలో మిషన్‌భగీరథ ప్రారంభం, 10కోట్లతో టీయూఎఫ్ఐడీసీ పనుల పైలాన్ ఆవిష్కరణ, పీఏసీఎస్ నూతన భవన ప్రారంభోత్సవం మంత్రి హరీష్‌రావుచేతులమీదుగా చేయనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం పట్టణంలో బహిరంగసభను నిర్వహిస్తున్నామని, సభకు నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

# మూడంచెల భారీ భద్రత..!

**ప్రధాని రాకపై పోలీసు శాఖ**

**అప్రమత్తంపర్పాట్లను చేసిన ఎస్పీ కె.నరసింహా**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాన మంత్రి నరెంద్ర మోడీ పర్యటన సందర్భంగా మూడంచెల భారీ భద్రత ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు. వివిధ జిల్లాల నుండి ప్రధాన మంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తును నిర్వహించుటకు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఎఎంఎన్ గార్డెన్‌లో బ్రీఫింగ్ ఇచ్చారు. ఏడుమంది ఎస్పీలు, 8 మంది అడిషనల్ ఎస్పీలు, 18మంది డీఎస్పీలు, 55మంది సిఐలు, 170 మంది ఎస్సైలు, 1640మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్, పోలీస్ కానిస్టేబుల్, హోంగార్డులు విధుల్లో ఉండనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి వచ్చి పోయేంత వరకు ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వహించాలో అందరికి భద్రతా పరమైన సూచనలు వివరించారు. మీటింగ్ నిమిత్తం వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వచ్చిపోయేంత వరకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.




మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ



భద్రతా సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

## గత 60 ఏళ్లుగా లేని కరెంట్, నీళ్లు ఇప్పుడు ఎందుకొస్తున్నాయో ఆలోచించాలి...

**- పాలమూరు జిల్లా వలసల జిల్లా....**

**నేడు పాడి పంటలకు పుట్టినిల్లు పాలమూరు...**

**- పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** తెలంగాణలో గత 60 ఏళ్లుగా లేని కరెంట్, నీళ్లు ఇప్పుడు ఎందుకొస్తున్నాయో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో 1 నుంచి 5 ఎకరాల వరకు పొలాలు ఉన్న సాగునీరు లేకపోవడంతో రైతులు పొలాలను వదిలీ ముంబాయి, హైదరాబాద్ పట్టణాలకు వలసలు వెళ్లేవారని, ఆ దుస్థితిని సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో మార్చి చూపించారని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం తిమ్మాజిపేట మండలంలోని లక్ష్మణ్‌నాయక్ తాండ, లోట్లోనితండా, తువ్వ బం తండా, గోరిటతండాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాద యాత్రకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసుకోవడానికి విద్యుత్ లేక ఇబ్బందులు పడేవారని, కారు చీకట్లను చీల్చి పంటలు సాగు చేసుకోవడానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్నారని, ప్రతి గుంటకు సాగునీరు అందించేందుకు జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేశారని ఆయన పేర్కొన్నారు. అనాడు వలసలు వెళ్లిన ప్రతి ఒక్కరు నేడు గ్రామాలకు తిరిగివచ్చి అద్భుతంగా వ్యవసాయం చేసుకుంటున్నారని, ఉమ్మడి పాలమూరు జిల్లా పాడి పంటలకు పుట్టినిల్లుగా మారుతోందన్నారు. దీని వెనుక సీఎం కేసీఆర్ కఠోన శ్రమ ఉందని గుర్తు చేశారు. గతంలో తొలుసురి కాన్పులో ఆడబిడ్డ వద్దు... మగబిడ్డ కావాలని ఎంతో మంది దేవుళ్లకు మొక్కినమని, ఆడబిడ్డ పుడితే ఎంతో బాధపడ్డామని, కానీ నేడు ఆడబిడ్డ పుడితే పండుగ చేసుకుంటున్నామని, సీఎం కేసీఆర్ హయంలో ఆడబిడ్డ పుడితే పుట్టినప్పుడు కేసీఆర్ కిట్, చదువుకోవడానికి గురుకులాలు, వివాహ సమయంలో కళ్యాణ లక్ష్మిపథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో భాగంగా వివిధపార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్కరఘునందన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## విజయవంతమైన కేటీఆర్ భారీ బహిరంగ సభ..!

**మళ్లీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు ఖాయం**

**సభ విజయ వంతం చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు**

**జిల్లా భారాస అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలో మంత్రి. నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఐటీ శాఖ మంత్రి. కేటీఆర్ భారీ బహిరంగ విజయం విజయవంతమైందని, అందుకు సహకరించిన ప్రజానీకానికి జిల్లా భారాస అధికార ప్రతినిధి వాకిటీ శ్రీధర్ అన్నారు. వనపర్తి నియోజవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి. కేటీఆర్ సభకు పెద్ద ఎత్తున రైతులు, మహిళలకు, విద్యార్థులకు, యువకులకు వృద్దులు తరలి వచ్చారని అన్నారు. వనపర్తి నియోజకవర్గం తెలంగాణలోనే ఒక ఐకాన్ గా నిలపడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషిచేస్తున్నారని తెలిపారు. వనపర్తి నియోజవర్గ చరిత్రలో ఏకకాలంగా మొదటిసారి వనపర్తి నియోజకవర్గంలో దాదాపుగా రూ.700 కోట్లతో ఒకే రోజు రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం చేయడంతో వనపర్తి దశ దిశ మారుతుందన్నారు. నిరంజన్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖగా ఉండడం వనపర్తి నియోజకవర్గం ప్రజలు అదృష్టంగా భావించాలని అన్నారు. ఆయిల్ పామ్, మిషన్ భగీరథ, డబల్ బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవం, షాదీఖానా, జయశంకర్ గార్డెన్ ప్రారంభోత్సవం, డైనింగ్ హాల్ అనుబంధ భవనం, టీఆర్‌ఎస్ పార్టీ ఆఫీస్ దగ్గర ప్రారంభోత్సవం, భూసార పరీక్షల ప్రయోగశాల ప్రారంభోత్సవం, రైతు వేదిక పక్కన బిఎస్సి అగ్రికల్చర్ కళాశాలకు శంఖుస్థాపన, సిగ్రేషన్ షెడ్ ప్రారంభోత్సవం, మున్సిపాలిటీ పరిధిలో అధునాతన దహన వాటికి ప్రారంభోత్సవం, జంతు సంరక్షణ యూనిట్ ప్రారంభోత్సవం, కేడిఆర్ పాలిటెక్నిక్‌కళాశాల రాజప్రసాదం పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన, పాలిటెక్నిక్, బాలుర, బా లికల వసతి గృహాలకు శంకు స్థాపన, వనపర్తి మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైన్‌కు శంకుస్థాపన సురవరం ప్రతాప రెడ్డి జిల్లా గ్రంథాలయం రాజీవ్ చౌక్ ప్రారంభోత్సవం, నూతనంగా నిర్మించిన సురవరం సాహితి కళా దేదిక ప్రారంభోత్సవం, నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనం ప్రారంభోత్సవం, పెబ్బేర్ రోడ్ కు బై పాస్ రోడ్, పీర్లగుట్ట రెండు గదుల ఇళ్ల ప్లాంభోత్సవం ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర బాలికల కొరకై జేఎన్ టి యూ హాస్టల్ శంఖుస్థాపన కార్యక్రమంలో

- మిగతా4లో..

## రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** స్థానిక ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానవ జాతి మనుగడ కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగించుకోవాలని, వాతావరణంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఆహార నియమాలను పాటించాలని, మూఢనమ్మకాలను పారద్రోలడంలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.



కార్యక్రమంలో మండల స్థాయిలో ఎంపికైన జట్లు పాల్గొన్నాయని, ఆహార భద్రత అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ జట్టు మొదటి స్థానంలో నిలిచిందని, సమాజంలో మూఢనమ్మకాలు అనే అంశంపై ప్రదర్శన ఇచ్చిన కేజీబీవీ కోడేర్ 2వ స్థానంలో నిలిచిందని డీఎస్‌ఓ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, న్యాయ నిర్ణేతలు చాంద్‌పాష, మురళీధర్‌రావు, వీరితో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిపోటీలో అక్టోబర్ చివరి వారంలో నిర్వహించబడుతాయని, గెలుపొందిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు చరవాణి ద్వారా అభినందించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

## బాలికలు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న బాలికలు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టారని జిల్లా ఎనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు.శనివారం ఉదయం గోపాల్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు, మరుగుదొడ్లను,పరిసర ప్రాంతాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా లోని ప్రభుత్వ బిసి వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.



ముఖ్యంగా బాలికలు చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడేలా అవగాహన కల్పించారు మానసిక ఒత్తిళ్లను అధిగమించేందుకు తగిన వ్యాయామాలు, ధ్యానం చేయాలని సూచించారు చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఈ సంవత్సరం ప్రభుత్వ బిసి వసతి గృహాలలో 100 శాతం మెరుగైన ఫలితాలు రావాలని అందుకు విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో చదివి జిల్లాలోనే ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థిని,విద్యార్థులకు సొంతంగా బహుమతులు అందజేస్తానని అన్నారు.పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు సబ్జెక్టుల వారిగా పలు ప్రశ్నలు ? వేసి సామర్థ్యాలను రాబట్టారు అంతకుముందు విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వారికి అందించే ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు.విద్యార్థులకు మెనూ ప్రకారంగా రుచికరమైన నాణ్య మైన వేడి భోజనం అందించాలని వసతి గృహ అధికారి ఆదేశించారు ఆయన వెంట వసతి గృహ సంక్షేమ అధికారి ఎమ్.జీవిత,వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పోస్టర్లు రిలీజ్..

**బాలానగర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పోస్టర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలానగర్ సర్పంచ్ విజయల క్ష్మి తిరుపతి ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈమేరకు నాయకులు తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరింపజేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లి సోని యాగాంధి తుక్కుగూడ మహాసభలో ప్రకటించిన 6గ్యారంటీలను వాల్‌పోస్టర్‌ను రిలీజ్ చేశారు.మరో 90 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని మండల నాయకులు అన్నారు. కార్యక్రమంలో బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## కార్మిక చట్టాల్ని కాలరాస్తున్న బీజేపీ సర్కార్..


**- ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి యాదయ్య**

**భూత్పూర్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** కేంద్రంలోని బీజేపీ సర్కార్ కార్మిక చట్టాల్ని కాలరాస్తూ కంపెనీలను బడా బాబులకు కట్టబెడుతోందని ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి ఒరుగంటి యాదయ్య విమర్శించారు.బ్రిటిష్ కాలంలో కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాల్ని ప్రధాని నరేంద్ర మోడీ అణచివేస్తున్నారని ఆరోపించారు.శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ బీజేపి పాలనలో కార్మికులకు తీరని అన్యాయం జరుగతోందని,ఉద్యోగాలకు ఉద్యోగ భద్రత లేకుండా పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి రాంమోహన్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ బడాబాబులు,పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రూపాయలను సబ్సిడీలిస్తు సామాన్యులకు పన్నుల రూపంలో వసూలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.రాష్ట్రంలో అంగన్వాడీలు,ఆశవర్కర్లు,ఎఎన్‌ఎంలు నిరవధిక సమ్మెలు చేస్తున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూత్పూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యేశమోని శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు సురేష్,నరసింహ,టి నరసింహ,అంజనేయులు, చెన్నయ్య, కేశవు లు,యోశమోని తిరుపతయ్య,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## పెద్దరేవల్లి లడ్డును కైవసం చేసుకున్న శరత్‌కుమార్

**బాలానగర్, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామంలో వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన కాటోజీ శరత్‌కుమార్ కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో మండపం వద్ద నిర్వహించిన లడ్డువేలం పాటలో శరత్‌కుమార్ 1,05,516 రూపాయలకు దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లడ్డు విజేతకు నిర్వాహకులు పూలదండ వేసి శాలువాతో సన్మానించారు. తదనంతరం మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక సేవా సమితి సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వర శరణలయ్యా...

**వంగూరు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** విఘ్నేశ్వర కరుణించి మమ్మల్ని కాపాడి మా మొక్కులు అందుకోవయ్యా అంటూ ముదిరాజ్ సంఘం యువకులు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడి విగ్రహ మండపం వద్ద శనివారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల్లో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఎన్నో లాభాలు, సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్‌గౌడ్, డిండి బాలస్వామి, ఎల్లగౌడ్, జనార్ధన్, రాజారంగారావు, జువ్వ కృష్ణయ్య, వెంకటస్వామి, సురేందర్, రమేష్, నాగేష్, నిర్వాహకులు చంద్రశేఖర్, శివ, కృష్ణయ్య, శంకర్, లక్ష్మయ్య, హరిప్రసాద్, నందు, నంద కిశోర్, మురళి, గణేష్, నాని, శివకుమార్, రవితేజ తదితరులు ఉన్నార్లు.



# ఘనంగా ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు..!!

**- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. కేక్‌లు, స్వీట్లు పంచిపెట్టుకున్న నాయకులు,కార్యకర్తలు..**

**భూత్పూర్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి 44వ జన్మదిన వేడుకలు శనివారం భూత్పూర్‌తో పాటు ఆయన స్వగ్రామం భూత్పూర్ మండలం అన్నాసాగర్,నియోజకవర్గ కేంద్రమైన దేవరకద్రలో నాయకులు, కార్యకర్తలు,అభియానులు ఎంతో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే స్వగ్రామంలోని నూతనంగా నిర్మించిన శ్రీసీతారామాంజనేయ దేవాలయంలోఎమ్మెల్యే ఆల తన కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన సతీమణి శ్రీమతి ఆల మంజుల,తల్లి ఆల వరలక్ష్మి,చిన్న కూ తురు, సోదరుడు ఆలశివర్ధన్‌రెడ్డితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాయకులు,కార్యకర్తలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టుకున్నారు. ఇదేవిధంగా భూత్పూర్ పట్టణ కేంద్రంలో కొలు వుదీరిన ఎనిమిది వందల చరిత్ర ఉన్న శ్రీరామలింగేశ్వరాలయంలో ఎమ్మెల్యే సతీసమేతంగా శ్రీరామలింగేశ్వరుడికి ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక అర్చన,పూజ నిర్వహించారు.నాయకులు,కార్యకర్తలు,అభిమా నులు ఎమ్మెల్యే ఆల దంపతుల్ని ప్రత్యేకంగా సన్మానించారు.కార్యకర్తలు, అభిమానులు శ్రీరామలింగేశ్వరాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్,ఎంపి పిపి కదిరే శేఖర్‌రెడ్డి,జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులు గౌడ్,ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు,నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,మూస బాలస్వామి,రాము రాథోడ్,బాలకోటి,బోరింగ్ నర్సింహులు, గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్, గడ్డం రాములు,సత్తూర్ సురేష్ గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, రామస్వామి,గడ్డం బీమస్వామి,గడ్డం మునుస్వామి,మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లోని శ్రీరామలింగేశ్వరాలయంలో అభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న మున్సిపల్,ఎంపిపి ఛైర్మన్లు బస్వరాజ్‌గౌడ్, కదిరే

## ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించే వరకు ఉద్యమిస్తాం...

**- ఆర్యవైశ్య కార్పొరేషన్‌కై సాధన దీక్ష**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యుల కోసం వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర విద్యాశాఖ కమిటీ ఛైర్మన్ మిడిదొడ్డి శ్యాం సుందర్, ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్ష శిబిరానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఆర్యవైశ్య లు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్యులలో పేదలను ఆదుకునేందుకు కార్పొరేషన్ అవసరం ఎంతైన ఉందని, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుతో పేద వైశ్య లకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. సాధన దీక్షకు మద్ధతు తెలిపి సంఘీభావం తెలిపిన వారిలో రాష్ట్ర మహాసభ కార్యదర్శి విసనకర్రల చంద్రకుమార్, జిల్లా మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి ఆకుతోట మధు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిళ్లకంటి రవికుమార్, రాష్ట్ర నాయకులు బలుస శ్రీరాములు, సంబు వెంకటరమణ, జూలూరు సత్యనారాయణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజయ్య, వెల్దండ మండల సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, బిజినపల్లి మండల అధ్యక్షులు గంధం వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, అశోక్ తదితరులు ఉన్నారు.



సాధన దీక్షలో మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ



సాధన దీక్షలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు

## ఎస్సీ, ఎస్టీ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి..

**- నష్ట పరిహారం అందించుటకు చట్టం రక్షణ - అదనపు కలెక్టర్ సీతారామారావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకు సంబంధించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని నాగర్‌కర్నూల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి తర్వితగతిన కేసును విచారణ చేసి ప్రాథమికంగా 25 శాతం నష్ట పరిహారం ఇప్పించాలని సూచించారు. కేసును 60 రోజుల్లోగా పరిష్కరించకపోతే బలహీనపడే అవకాశం ఉందని, కాబట్టి చార్జ్ షీట్ దాఖలు చేసి క్లియర్‌గా విచారణ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు సంబంధించి వివిధ సెక్షన్ల క్రింద 47 రకాల కేసులు నమోదు చేయుటకు, నష్ట పరిహారం అందించుటకు చట్టం రక్షణ కల్పించిందన్నారు. కేసు తీవ్రతను బట్టి ప్రాథమికంగా ఎఫ్ఐఆర్ నమోదు స్థాయిలో బాధితులకు 25 శాతం, చార్జ్‌షీట్ దాఖలులో 50 శాతం, కోర్టు విచారణ పూర్తైన తర్వాత 25 శాతం నష్ట పరిహారం అందించబడుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ దాడులకు సంబంధించి ఇప్పటి వరకు 359 కేసులు నమోదు కాగా, అందులో 262 కేసులపై చార్జ్ షీట్ దాఖలు చేశామని, ఇందులో 338 కేసులకు సంబంధించి బాధితులకు రూ.4కోట్ల 48లక్షల, 61వేల 250ల నష్ట పరిహారం మంజూరు చేసి అందించారన్నారు. మరో 18 కేసుల్లో బాధితుల నుంచి బ్యాంక్ తదితర వివరాల సమాచారం సేకరించి వారందరికి నష్ట పరిహార డబ్బులు విడుతల చేస్తామన్నారు. అత్యాచార కేసులో ఉన్న ముగ్గురు బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరో మూడు కేసులను రిజెక్ట్ చేయడమైందన ఆనరు. పలు కేసుల్లో పెండింగ్‌లో ఉన్న ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన అదనపు ఎస్పీకి సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారానికి పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలరాజు మాట్లాడుతూ బాధ్యులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, గ్రామాల్లో పండుగ సందర్భంలో సివిల్ రైట్ డేలను నిర్వహించాలని కోరారు. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామ్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో 17 ఎస్సీల హత్యలు, 11 అత్యాచారాలు, ఒక గ్యాంప్ రేప్‌లపై కేసు నమోదైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ పార్థసారథి, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ఆర్డీఓలు వెంకట్‌రెడ్డి, శ్రీనునాయక్, నాగరాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కమలాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## గ్రామాల్లో ఘనంగా ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు

**మూసాపేట,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మూసాపేల నుండి నిజాలపూర్ గ్రామం వరకు పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ మండల యువకులు నిర్వహించారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిజాలపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలు కేక్ కట్‌చేశారు. కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎస్. బస్వ రాజ్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువత

**ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు బట్టలు పంపిణీ :** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మూసపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ మహబూబ్‌నగర్ ఏనుగొండ అనాథ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు బట్టలు, బ్యాగులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, రఘుపతిరెడ్డి,శేఖర్,రవి, వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, బాలనాగయ్య, ఆంజనేయులు, కేశవులు పాల్గొన్నారు.

**వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల**

మండల పరిధిలోని నిజలాపూర్ గ్రామంలో వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. రూ. 22 లక్షలతో నిర్మించిన 30 వేల లీటర్ల వాటర్ ట్యాంకును శనివారం జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలి:అడిషనల్ ఎస్పీ రామేశ్వర్...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకోవాలని అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఈవీఎం యంత్రాల అవగాహన కేంద్రంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ సందర్శించి ఈవీఎం యంత్రంతో ఓటును ఏ విధంగా వినియోగించుకోవాలని, ఓటింగ్ యంత్రం పనితీరును ఆయన పరిశీలించారు. అనంతరం రిజిస్టర్లు తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న మైనార్టీ రెసిడెన్షియల్..



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జోష్ సెకండ్ జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో నాగర్‌కర్నూల్ మైనార్టీ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. కబడ్డీ, వాలీబాల్, బాడ్మింటన్,ఖోఖో,హ్యాండ్ బాల్,రన్నింగ్, లాంగ్‌జంప్,హైజంప్, చెస్ మొదలుగా ఆటల్లో విజయకేతనం ఎగురవేయడంతో విద్యార్థులను నాగర్‌కర్నూల్ మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ ఎం.సుంకన్న అభి నందించారు. విద్యార్థులను అన్ని క్రీడా పోటీల్లో తీర్చిదిద్దిన పీఈ టీని షఫీక్ అహ్మెద్‌ను సన్మా నించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. తమకు నచ్చిన క్రీడారంగాల్లో నైపుణ్యత ప్రదర్శించాలన్నారు. అంతకు ముందు కళా శాల సిబ్బంది, పాఠశాల సిబ్బంది విజేతలను సన్మానించారు.

## పంచాయతీ నిధులతో మోటార్ బిగింపు


**గండీడ్,సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెన్నచేడు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి ఎస్సీ కాలనీలో 10వ వార్డులో గ్రామ పంచాయతీ నిధుల నుండి బోరువేసి మోటార్ బిగించారు. గ్రామ సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి మాట్లా డుతూ గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ రానందున ఎస్సీ కాలనీకి బోరువేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని సర్పంచ్ పుల్లారెడ్డి తెలిపారు. మండల కో ఆప్షన్ సభ్యుడు సలీం పంచాయతీ కార్యదర్శి ఖలీం గ్రామస్తులు పులిందర్‌రెడ్డి,బసప్ప, వార్డు మెంబర్ పెంటయ్య, వడ్ల కృష్ణయ్య, మహేష్, శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.



## రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి**

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర ఆచారి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రైతులు తీసుకున్న క్రాఫ్ లోన్ రుణాలను లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పిన నేటికి పూర్తిగా అమలు నోచుకోవడం లేదని ఆరోపించారు.గతంలో కొందరి రైతులకురూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు మాఫీ అయినా,ఆగస్టు నెలలో లక్ష రూపాయలు వరకు మాఫీ చేస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.నేటికి చాలామంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో తీవ్ర నిరాశతో వున్నారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 2018 సంవత్సరం అప్పు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



## మహబూబ్‌నగర్‌లో జరిగే సత్యాగ్రహం విజయవంతం చేయండి..

**పాలమూరు అధ్యయన వేదిక సభ్యులు**

**ఉప్పునుంతల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 2,3 తేదీలలో 30 గంటల సత్యాగ్రహం విజయవంతం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక నేతలు ఎం. నారాయణ, గాజుల లక్ష్మినారాయణ, అశోక్, శంకర్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ ఈనెల 2,3 తేదీలలో 30 గంటల సత్యాగ్రహం నిర్వహిస్తున్న ప్రజలు, విద్యావంతులు,సంఘాలు, పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. పాలమూరు అధ్యయన వేదిక గత పది సంవత్సలుగా అనేక సందర్భాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తీర్మాణాలతో, లేఖలతో అనేక సభలు, సమావేశాలు ఉద్యమాల ద్వారా తెలియజేశామన్నారు. అయినప్పటికి తెలంగాణకు న్యాయంగా పంపిణీ చేయాల్సిన కృష్ణా నీటిని రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు కావస్తున్నా పంచడం లేదన్నారు.2021 జులై నెలలో ఒక గెజిట్ తెచ్చి ఏకంగా రాష్ట్రంలోని నదులను, వాటిపై నిర్మాణం జరిగిన ప్రాజెక్టులను రాష్ట్ర అధికార పరిధి నుంచి కేంద్ర అధికార పరిధిలోనికి తీసుకున్నారన్నారు. ఈ అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును జాతీయ స్కీమ్‌గా చేపట్టి మహబూబ్‌నగర్ జిల్లా కరువు, వలసలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని, స్వర్గీయ సుష్మాస్వరాజ్, ప్రస్తుతం కేంద్ర మంత్రులు అమిత్‌షా, స్వయంగా ప్రధానమంత్రి నరెంద్రమోడీ ఆమె ఇచ్చి రెండు దఫాలు అధికారం చేపట్టారు. అయినప్పటికి హామీలు నీటిమీది రాతలుగా తేలిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ పథకాన్ని మూడు సంవత్సరాలలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేటివరకు సగం పనులు పూర్తి కాలేదన్నారు. అంతేకాక దీనిలో చివరి ప్రాజెక్టు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు పీడిత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. హామీలను మరిచి అవమానాలకు గురి చేశారన్నారు. ఈ సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన పరిష్కారం లేదని, గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. దీంతో చాలా కుటుంబాలు వీధిన పడ్డాయని,మద్యంతో వివిధ రూపాలలో పోగు చేసుకున్న డబ్బుతో సమాజంలో హింస పెరుగుతుందన్నారు. ప్రభుత్వం డబ్బుకు ప్రాధాన్యతనిస్తుందని, ప్రజల ప్రాణాలను చూడడం లేదని మేము మద్య నిషేధం కోసం పోరాటం 10 సంవత్సరాల కాలంల రైతుల, నిర్వాసితుల, కవుల రైతుల సమస్యలు న్యాయం పరిష్కారం కాలేదన్నారు. కుమ్మెర అనంత అల్లాజి మరణం ఉదాహరణగా వారు పేర్కొన్నారు. శ్రీశైలం, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ స్కీం నిర్వాసితులకు నష్ట పరిహారం న్యాయంగా ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని, పైగా వారిని వేధిండం కొనసాగించారన్నారు.

ప్రతి నిర్వాసిత కుటుంబానికి భూమి, ఉపాధి, ఉద్యోగం ఇస్తామని చెప్పి పనులు పూర్తి చేసుకున్నారన్నారు. ప్రస్తుతం నిర్వాసితులకు న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. పట్టణ ఉపాధి హామీ చట్టం, ఆ ఉద్యోగహక్కు చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. సత్యాగ్రహం శిబిరంలో డిమాండ్ల పత్రం విడుదల చేస్తామని, రెండు నెలల్లో డిమాండ్ల సాధనకు, రాజకీయ పార్టీలు వాటిని తమ ప్రణాళికలో చేర్చాలని ప్రచారం చేస్తామన్నారు. అక్టోబర్ 2 ఉదయం 10గం.ల నుండి 3గం.లు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు 30 గంటల పాటు జరిగే సత్యాగ్రహ శిబిరంలో పాల్గొనాలని వారు కోరారు.

## హైదరాబాద్‌కు తరలిన ఆర్యవైశ్యులు



హైదరాబాద్ సభకు తరలివెళ్తున్న ఆర్యవైశ్యులు

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య కార్పోరేషన్ సాధన కోసం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నుంచి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు సుజేంద్రశెట్టి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో కూడా అనేకమంది పేదవారు ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్య వైశ్యులకు ఆర్థిక సాయం చేయాలన్నారు. వెళ్లిన వారిలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొత్త శ్రీనివాస్‌గుప్త, జిల్లా అధ్యక్షులు సుజేంద్రశెట్టి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వశ్రీనివాసులు, జిల్లా కోశాధికారి వెంకటేష్, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ వాణిజ్య కమిటి వైస్ ఛైర్మన్ కట్ట సురేష్ కుమార్, కృష్ణ మండలఅధ్యక్షుడు జిఎన్‌శెట్టి, పత్తిస్వామి, సోమప్రకాష్, బిలకంటి వెంకటేష్, సామన్‌పల్లి, నరెందర్, కె.వీరేష్, చంద్రశేఖర్, మనసాని బాలకృష్ణ, అచల్ కుమార్ పాల్గొన్నారు.

## కనీవినీ ఎరగని రీతిన ప్రధాని మోడీ సభ

**- బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డి**



పీఎం సభాస్థలిలో మీడియాతో మాట్లాడుతున్న ఎపి జితేందర్‌రెడ్డి

**భూత్పూర్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** పాలమూరు జిల్లా భూత్పూర్ పట్టణ శివారులోని ఐటిఐ గ్రౌండ్స్‌లో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ పాలమూరు ప్రజాగర్జనను నభూతో..నభవిష్యత్ అన్న చందంగా కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రధాని సభాస్థలిని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలోనే ప్రప్రథమంగా పాలమూరు జిల్లాలో మోడీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంతవరకు ఏ ప్రధానికి చేయని భారీ ఏర్పాట్లను జనాధరణ పొందిన జాతీయ నేత, విశ్వగురు ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగసభకు చేసినట్లు చెప్పారు. ప్రధాని ప్రసంగాన్ని వినేందుకు వస్తున్న ప్రజలు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా సకల ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రధానిని ముందరనే వీక్షించేందుకు భారీ స్క్రీన్లు ఏర్పాటు చేశారని, ప్రధాని భద్రతా ఏర్పాట్లను ఐజీ, డీఐజిల పర్యవేక్షణలో ఇంటలీజెన్స్‌తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు పకడ్బంధీగా నిర్వహిస్తున్నారన్నారు. పార్టీ నుంచి జాతీయ నాయకులు డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణ, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో పాటు రాష్ట్ర నాయకులు శాంతకుమార్, ఎగ్గని, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారితో నాయకులుజయశ్రీ తదితర నేతలు సభాస్థలిని సందర్శించి పర్యవేక్షిస్తున్నారన్నారు.

## ప్రధాని మోడీ సభను విజయవంతం చేద్దాం!



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి

**వెల్దండ, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పరిధిలోని భూత్పూర్‌లోని ఐటీఐ మైదానంలో నిర్వహించే పాలమూరు ప్రజా గర్జనకు ప్రధాని మోడీ విచ్చేస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేద్దామని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై.శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి దాదాపు 120 ఆర్టీసీ బస్సులు, 80 ప్రైవేటు వాహనాల ద్వారా 10వేల మందిని సభకు తరలిస్తున్నామని, ఇట్టి సభకు పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సమావేశంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, పెద్దయ్య, ఆంధ్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ఖిల్లాలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

**ఖిల్లా ఘనాపురం, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు అనగా ఒక గంట సమయం పాటు గ్రామ ప్రజలు అందరు స్వచ్ఛత హి సేవలో అందరు భాగస్వామ్యమ్ కావాలని స్థానిక గ్రామ కార్యదర్శి రవి తేజ శనివారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇట్టి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన శ్రమ దానం కార్యక్రమం నిరఉహించడం జరుతుంది ప్రభుత్వ వైద్యశాల, బాలికల ఉన్నత పాఠశాలలో శ్రమ దానం గ్రామ పంచాయతీ నుండి నిర్వహిస్తన్నం కావున గ్రామప్రజలు ప్రజా ప్రతి నిధులు ఎంపీపీ, జెడ్పీటీసీ ఎంపీటీసి సభ్యులకు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు, ఇతర మండల స్థాయి, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కో ఆప్షన్ సభ్యులకు, గ్రామ పెద్దలకు, గ్రామ యువతను, అన్ని యువజన సంఘాల కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాలకు అధికారులు అందరూ పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేపట్టాలి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేపట్టాలని ఎంపీపీ కమలేశ్వరావు అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం కొనసాగింది. వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధిని సమావేశంలో వివరించారు. గ్రామాల్లోని వివిధ సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ సూచించారు. బ్యాంకు లో రైతుల ఖాతాలో మాఫీ చేసిన డబ్బులు పడటం లేదని, కొంతమంది రైతుల ఖాతాలో డబ్బులు పడిన మేనేజర్ వాటిని అప్పులకు జమ చేసుకుంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు జరిగిన నష్టం పై జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని ఎంపీపీ తెలిపారు. అన్నారు. సంపత్ రావు పల్లిలో 400 మీటర్ల మేర వాటర్ పైప్ లైన్ అవసరం ఉందని అధికారులను పలుమార్లు వేడుకున్న పట్టించుకోవడంలేదని సర్పంచ్ రామేశ్వరం సభ దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో కథలప్ప, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ముంత మలయ్య యాదవ్. తూముకుంట సొసైటీ అధ్యక్షుడు రామన్‌గౌడ్, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, మండల వైద్యాధికారి వంశీకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## పదేళ్ల ప్రజాప్రస్థాన పాదయాత్రకు ప్రజల సంపూర్ణ మద్ధతు

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిది, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** 2014 ఎన్నికల్లో పాలమూరులో పర్యటించి పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తానన్న ప్రధాని ఏ మొఖం పెట్టుకొని పాలమూరు పర్యటకు వస్తున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి ప్రభుత్వం ఏర్పాటు దిశగా అడుగులేస్తోందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం తాడూర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్రలో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పాలమూరును దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారని, ఎన్నికల కోసం మళ్లీ ఇప్పుడు జిమ్మిక్కులు చేయడానికి వస్తున్నారని, మోడీ ఎన్ని జిమ్మిక్కులు చేసి ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదా కల్పించలేదని ప్రశ్నించారు. సీఎం పలుమార్లు కృష్ణా నీటి వాటా తేల్చాలంటే లెటర్ ఇవ్వలేదని, గుజరాత్‌పై ఉన్న ప్రేమ మోడీకి పాలమూరుపై లేదన్నారు. తెలంగాణ మీద బీజేపీ విషం గక్కుతుందని, పాలమూరు, కాళేశ్వరాల అభివృద్ధికి ఒక్క పైసా కేటాయించలేదన్నారు. నియోజకవర్గంలో చేపడుతున్న పదేళ్ల ప్రజా ప్రస్థాన పాదయాత్రకు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. 2014, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ విధంగా ప్రజలు మద్దతిచ్చారో అదే తరహాలో 2023లో నిర్వహించే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు బలంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ సంక్షేమ పథకాలు, ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ పార్టీని మూడోసారి ప్రజలు గెలిపించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయం లేక ఒకరికొకరు ద్వేషించుకుంటున్నారని, వారికి నియోజకవర్గ అభివృద్ధిపై సోయి లేదన్నారు. కర్ణాటకలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఎలా అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలకు అధికారం పగటి కలలే తప్ప తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు ఎప్పటికి అధికారంలోకి రావన్నారు. అంతకు ముందు పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, నాయకులు మంగి విజయ్, వేణుగోపాల్‌గౌడ్, కుర్మయ్య, జోగు ప్రదీప్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## రాజకీయ జన్మనిచ్చిన అచ్చంపేటను మరువను

- నిరంతరం ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా : ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే... నాకు రాజకీయంగా జన్మినిచ్చిన అచ్చంపేట ప్రాంతాన్ని తుదిశ్వాస విడిచే వరకు మరువనని, నిరంతరం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం శ్రమిస్తానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శనివారం అమ్రాబాద్ మండలంలో ప్రశాంత్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ప్రతిపక్ష నాయకులు వారి హయాంలో అభివృద్ధి, సంక్షేమం చేయక కాలం గడిపారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సస్యశ్యామలం చేయాలనే తపనతో సీఎం కేసీఆర్ చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ప్రాజెక్టుల నిర్మాణం ఆపాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. నాపై కుట్రలు, కుతంత్రాలు చేసి నల్లమల్ల ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేయడం సరైంది కాదని



నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఆయన హితవు పలికారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి రావాలి కానీ కుట్రలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సైదులు, నాయకులు శ్రీరామ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఉచిత కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులు

**కెటిదొడ్డి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శనివారం ఉమిత్యాల, నందిన్నె ఫీడర్ 11/33 కెవి సబ్ స్టేషన్ నుంచి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా ఇస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం, విద్యుత్ శాఖ మంత్రి రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారు. చేసినప్పటి నుంచి కరెంటు 24 గంటలు వచ్చేదని గత కొన్ని నెలలుగా గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల పరిధిలోని రెండు సబ్ స్టేషన్‌ల నుంచి కరెంటు సరఫరా సక్రమంగా లేక రైతు పొలాల్లో పెట్టుబడుల కోసం అప్పులు చేసి సీడ్ పత్తి, వేరుశనగ, వరి పంటలు వేశారు. అయితే ఇటు విద్యుత్ సరఫరా లేక అటు సమయానికి వర్షాలు పడకపోవడంతో రైతులు చాలా నష్టపోయే పరిస్థితి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా రాక గత ఐదు, ఆరో రోజుల నుండి రోజుకు 10 గంటల విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా రావడం లేదని రైతులు వేసి పంటలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పొలాల్లో ఇటు వర్షం రాక నీళ్ల లేక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలతో రైతులు సతమతమవుతున్న అన్నదాతలు కరెంటు 24 గంటలు రాక రైతులు రోడ్డెక్కే పరిస్థితి



ఉచిత కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులు

వచ్చిందని కెటిదొడ్డి, ఉమిత్యాల, తండా, నందిన్నె గ్రామాల రైతులు సబ్ స్టేషన్ ముందు, బైపాస్ రోడ్డుమీద బైఠాయించి పురుగుల మందు డబ్బాలతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు కర్రెప్ప, ఆంజనేయులు, పాండు, నర్సింహులు, మహదేవ్, చిన్న కర్రెప్ప, ఉరుకుందు, జమ్మన్న, తిమ్మప్ప పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## పొర్లు దండాలతో అంగన్వాడి టీచర్లు నిరసన



అమరచింత తహసీల్దార్ కార్యాలయం ఎదుట
పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడి టీచర్లు

**అమరచింత, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు కనీస వేతనంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్ల డిమాండ్లను పరిష్కరించాలని 20వ రోజు సమ్మె సందర్భంగా అంగన్వాడి టీచర్లు దండాలతో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు పిఎఫ్, ఇన్సూరెన్స్‌తో పాటు అంగన్వాడి టీచర్ల పదవీ విరమణ సందర్భంగా అంగన్వాడి టీచర్లకు 10 లక్షలు, హెల్పర్స్‌కు 5 లక్షలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్ల సమస్యలను పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెను విరమింప చేయాలని ఆమె అన్నారు. లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, రేణుక, చంద్రకళ, నాగమణి, లక్ష్మి, వజ్రమ్మ, బాలేశ్వరి, వెంకటేశ్వరమ్మ, శశికళ, రాధిక, కమల, తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ల మానవహారం



**వెల్దండ, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్క రించాలని కోరుతూ జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశా వర్కర్లు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18వేల పారితోషికం, ఫిక్స్‌డ్ డిపాజిట్ వేతనం, రిటైర్డు సదుపాయాలు, పనికి తగిన వేతనం అందించాలన్నారు. జాబ్ చార్ట్‌ను విడుదల చేయా లన్నారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు ఎన్నో సేవలందించామని, మా సేవలను గుర్తించి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్య క్రమంలో ఆశా వర్కర్లు మంగమ్మ, స్వప్న, బాలమణి, యాదమ్మ, పద్మ, అనిత, సంతోష, జయమ్మ, భారతి, వసంతతో పాటు పలువురు ఉన్నారు.

## వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

- అగ్నిగుండంలో నడిచిన శివభక్తులు
- వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండలంలోని లాల్‌కోట గ్రామంలో దేవామూర్తుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ ఉత్సవలలో శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం, శివాలయంలో అగ్నిగుండం ప్రధాన ఘట్టమైనవి. ఈ పూజా కార్యక్రమాలలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవానికి అందమైన పూలతో అలంకరించారు. రథంలో ఆంజనేయస్వామి పటాన్ని ఉంచి వేద పండితుల పూజల ఆనంతరం స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి భక్తుల గోవింద నామస్మరణలతో శివాలయం వద్దకు స్వామివారి రథాన్ని తీసుకొచ్చారు. వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నందికోళ్ల సేవను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ శివాలయం ముందు అగ్ని గుండంలో నడిచేందుకు ఉపవాస దీక్ష చేపట్టిన శివభక్తులు పోటీపడ్డారు. ఓం నమశ్శివాయ అంటూ అగ్నిగుండంలో నడిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. శనివారం స్వామివారి తీర్థావళి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పల్లకిలో స్వామివారి పటాన్ని ఉంచి వాడవాడలో తిరుగుతూభక్తులు తీర్థావళి నిర్వహించారు. ఈతీర్థావళి సందర్భంగా భక్తులనుఒకరినొకరు రంగులుచల్లుకున్నారు. ఊకచెట్టువాగు వరకు స్వామివార పల్లకిసేవ కొనసాగింది. సాయంత్రం స్వామివారికి పెద్దమంగళహారతితో దేవతా మూర్తుల ఉత్సవాలు పరిసమాప్తి అయ్యాయని భజన సభ్యులు తెలిపారు.

**భక్తులకు ఉచిత అన్నదానం:** మూడు రోజుల పాటు జరిగిన దేవతా మూర్తుల ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు గ్రామ వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానాన్ని చేశారు. భక్తులకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని వాల్మీకి సేవా సంఘం సభ్యులు తెలిపారు. దేవతామూర్తుల ఉత్సవాలు, ప్రశాంతంగా ముగిశాయని భజనమండలి సభ్యులు తెలిపారు.



ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## కల్వకుర్తి అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యం

**- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**




పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామ మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ ఆధ్వర్యంలో 100 మంది పలు పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో 3వ సారి తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ సీఎం కాబోతున్నారన్నారు. కార్యక్రమంలోమాజీ వైస్‌ఎంపీపీ వెంకటయ్య, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, నాయకులు పర్వతాలు, నాగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెగిన కేఎల్ఐ కాల్వ.. వృథాగా పారుతున్న సాగునీరు

**వెల్దండ, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని కేఎల్ఐ డీ-82 కాల్వకు గండి పడి సాగునీరు వృథాగా పోతోంది. గత 10 రోజుల నుంచి సాగునీరు వృథాగా పోతుండటంతో దిగువనున్న రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేఎల్ఐ కాల్వ ఎప్పుడు సాఫీగా సాగకుండా ఎక్కడోఒక చోట గండ్లు పడి సాగునీరు అందడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు జోక్యం చేసుకొని వెంటనే గండిపడిన ప్రాంతాన్ని పూడ్చి నీరందించాలని రైతులు కోరుతున్నారు.



వృథాగా పారుతున్న సాగునీరు

## ఘనంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినోత్సవం



ఎమ్మెల్యే ఆల జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**అడ్డాకుల, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ కూడలిలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు మండల సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పొన్నకల్ మహిమూద్, మండల రైతుబంధు అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజాగోరి, మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, ఎంపిటిసిరంగన్నగౌడ్, గణేష్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోద జయన్నగౌడ్, శ్రీకాంత్, ఆంజనేయులు, విజయ్‌కుమార్, భాగ్యలక్ష్మి రాజునాయక్, కందూర్ రామలింగేశ్వరస్వామి దేవస్థానం కమిటిచైర్మన్ రమేష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ఎలుసరి బాలరాజు, అడ్డాకుల టౌన్ పార్టీ అధ్యక్షులు డి శ్రీనివాస్ యాదవ్, గ్రామ రైతు కో ఆర్డినేటర్ బొడ్డు రమేష్, అడ్డాకుల టౌన్ యూత్ అధ్యక్షులు మహేష్‌యాదవ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, యువ నాయకులు కృష్ణయ్య, కదిరి శ్రీనివాస్ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, టి.కృష్ణయ్య యాదవ్, మేస్త్రీ దానియేలు, రమేష్ యాదవ్, రాములు, ప్రశాంత్, ఎలుసరిశ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీను, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొల్లాపూర్‌లో గులాబీ జెండా ఎగరవేస్తాం

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బిఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసలు



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వల్లభాపురం కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సుపరిపాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యేకె మా మద్దతు అంటూ వీపనగండ్ల మండలం వల్లభాపురం గ్రామ ఉప సర్పంచ్ రాంపోగుల సుజాత సంజీవ, వారితో పాటు 20 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని, కేసీఆర్ ప్రభుత్వం గొప్పగా పాలిసున్నదన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక పాలనలో ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని. పార్టీలో చేరిన వారందరికీ సముచిత, స్థానం ఉంటుందన్నారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామని, నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. అందరం కలిసికట్టుగా బిఆర్ఎస్ పార్టీకోసం పనిచేద్దా మని, కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయం, లక్ష్యం అని..అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సిఎం. కేసీఆర్. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంను అభివృద్దిలో మరింత ముందుకు తీసుకుపోదమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు అభిలాష్ రావు ఎంపీపీ కమలేశ్వరరావు ఎంపిటిసి భాస్కర్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ముంత మల్లయ్య బిఆర్ఎస్ మండల నాయకులు సురేందర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు ప్రస్తుత ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** అంగన్ వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి శనివారం వినతి పత్రాలు అందించారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార విధంగా చూస్తామనిహామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి



**ఉండవెల్లి, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆశావర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఎం సింగరాజు మద్దిలేటి మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా సిపిఎం సింగరాజు మద్దిలేటి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. వారి చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నారని ప్రతినిత్యం అధిక ధరలు పెరుగుతుండడం వలన వారి కుటుంబాలు గడవక రోడ్డు పడే పరిస్థితులు రావడం వలన ప్రభుత్వం పెంచే ధరలకనుగుణంగా ఫిక్స్ వేతనం అమలు చేయక పోవడంతో దక్కులేని పరిస్థితుల్లో సమ్మెచేస్తున్నారు. కావున ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు చిన్నరాయుడు, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్లు అమ్ములమ్మ, బీసమ్మ,అనంతమ్మ, రేణుక, లలిత, పుష్పావతి, జ్యోతి, పద్మావతి, మదనమ్మ, వరలక్ష్మి, భాగ్యమ్మ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## భారతదేశంలో మహనీయుల పాత్ర గొప్పది

### వేముల పాఠశాలలో నా మట్టి నా దేశం



వేముల ప్రాథమిక పాఠశాలలో మహనీయుల వేషధారణలో విద్యార్థులు

**ఇటిక్యాల, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** భారతదేశంలో స్వాతంత్ర పోరాటంలో మహనీయుల పాత్ర ఎంతో గొప్పగా ఉన్నదని భారతదేశానికి స్వాతంత్రం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుండడం వల్ల మన దేశం గర్వించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ విద్యార్థులకు వివరించారు. శనివారం మండల పరిధిలోని వేముల ప్రాథమిక పాఠశాలలో భారతదేశ ప్రధాని నరెంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు నా మట్టినాదేశం పిలుపులో భాగంగా పాఠశాలలోని విద్యార్థులచే భారతదేశంలో గల మహనీయుల ఆశయాలను వారు సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరించారు. ఝాన్సి లక్ష్మిబాయి, గాంధి మహాత్ముడు ఇతర మహనీయులను గుర్తు చేసుకున్నారు. అంతేకాక మహనీయుల వేషధారణను ధరించి తోటి విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థి జాతీయ పతాకాన్ని చేత పట్టుకుని ప్రతిన బూనారు. ఈ సందర్భంగా నా మట్టి నాదేశం కార్యక్రమంలో స్వాతంత్ర భారతదేశంలో పోరాడిన మహనీయుల గురించి విద్యార్థులు వారు సాధించిన విజయాలపై విద్యార్థులు వివరించగా పాఠశాల హెచ్ఎం జయ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండేరులో పౌరహక్కుల దినోత్సవం

**ఇటిక్యాల, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్ సర్పంచ్ వీరన్నతో, గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్ గ్రామస్తులకు వివరిస్తూ గ్రామంలో కులమతాలకతీతంగా కలిసి మెలిసి అన్నదమ్ముల్లా సోదర భావంతో మెలగాలని సూచించారు. దళితుల పట్ల వివక్ష చూపరాదని గ్రామంలో అందరు సమానమేనని కులమత బేధాలు పాటించరాదని గ్రామస్తులను కోరారు. సమావేశంలో గ్రామ ప్రజలు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు రుణమాఫీ : ఎమ్మెల్యే బీరం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ అందిస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం విపనగండ్ల మండల కేంద్రంలోని ఐవోబీ బ్యాంకు మేనేజర్ రవీందర్‌తో మాట్లాడి రుణమాఫీ అమలు పై అడిగి తెలుసుకున్నాడు. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి మాఫీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని బ్యాంకు మేనేజర్‌కు సూచించారు.ఎంపీపీ కమలేశ్వర్ రావు, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గండీడ్, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొమిరెడ్డిపల్లి గ్రామం దేవునిబండ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహానికి నవరాత్రులు పూర్తి చేసుకుని నేడు నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో వివిధ నృత్య రూపాలతో, కోలాటాలతో వివిధ వేష ధారణలతో భక్తి పారవశ్యాన్ని పెంపొందించుకుంటూ కుల మతాలకతీతంగా సోదర భావంతో ప్రజలందరు చిన్న, పెద్ద తేడా లేకుండా ఎలాంటి తారతమ్యాలు లేకుండా పాల్గొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు గణేష్ మండప నిర్వాహకులు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం పట్టివేత : కేసు నమోదు

**చిన్నచింతకుంట, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న టాటా కంటైనర్ పట్టుకున్నట్లు ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీకి చెందిన దాసరి యువరాజు ఎపి 23 డబ్ల్యు0804 నంబర్ గల టాటా కంటైనర్ సుమారు 20 క్వింటాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు మండల పరిధిలోని ఉంద్యాల గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. టాటా కంటైనర్‌తో పాటు దాసరి యువరాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పాలమూరు ప్రజాగర్జన విజయవంతం చేయండి

● బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న



**చిన్నచింతకుంట, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరెంద్ర మోడీ పాల్గొనే పాలమూరు ప్రజాగర్జన మహాసభకు వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, దేవరకద్ర బాలన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ దేశాలలో దేశాన్ని విశ్వ గురువుగా నిలిపిన మహానేత నరెంద్రమోడీ అని మోడీ సంక్షేమ పథకాలు బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నాయని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సబ్బండ వర్గాల ప్రజలు, యువకులు, నిరుద్యోగులు కొట్లాడి ఉద్యమించి తెచ్చుకున్న తెలంగాణ కేవలం కల్వకుంట్ల కుటుంబం పాలయిందన్నారు. ఈ కల్వకంట్ల కుటుంబ, రజాకార్ల, దొరల పాలనను బొంద పెట్టడానికి, సకల జనులు సంకల్పం తీసుకుని ఈ పాలమూరు ప్రజా గర్జన మహాసభను తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వారసుడు షాడో ముఖ్యమంత్రి కెటిఆర్ చదువుకున్న అజ్ఞాని, రాజకీయ విలువలు తెలియని మూర్ఖుడన్నారు. కెటిఆర్ ఈ మధ్య మైకు దొరికితే ఊకదంపుడు ఉపాన్యాసాలిస్తూ చిన్న, పెద్ద అని తేడా లేకుండా మాట్లాడడం మానుకోవాలన్నారు. 37 పంపులున్న పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులో కేవలం 1 పంపు ప్రారంభించి ఒకగంట మాత్రమే రన్‌చేసి నిలిపేశాంన్నారు. ఇదే నీ సామర్థ్యానికి నిదర్శనం అంటూ దుయ్యబట్టారు. బిజెపిని విమర్శించడం మానకపోతే రాబోయే రోజుల్లో బిజెపి కార్యకర్తలు, నిరుద్యోగులు నిలదీస్తారన్నారు. దేశ ప్రధాని నరెంద్రమోడీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే ఆలకు లేదన్నారు.

## విద్యుత్ బిల్లులను వెంటనే చెల్లించాలి : అదనపు కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** శనివారం సాయంత్రం విద్యుత్ అధికారులతో, ఎంపిఓలతో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో బకాయి ఉన్న కరెంటు బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో వీధి విద్యుత్ స్థంభాల బిల్లును, గ్రామ పంచాయతీ భవనాలకు వినియోగించిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లులను గ్రామ పంచాయతీ అధికారులు, విద్యుత్ అధికారులు సమన్వయంతో చెల్లించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలలో విద్యుత్ సౌకర్యం లేనిచోట స్తంభాలను ఏర్పాటు చేసి వెలుగు చేకూరినట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో విద్యుత్ ఎస్సీ, డీఈ, డిపిఓ మురళి, ఎలక్ట్రికల్ ఏఈలు, ఎపిఓలు పాల్గొన్నారు.



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

**కెటిదొడ్డి, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాగరాజుగౌడ్, కరుణాకర్‌గౌడ్, నరేష్‌గౌడ్, వీరేష్‌గౌడ్, మహేష్‌గౌడ్, నర్సింలుగౌడ్, శంకరయ్యగౌడ్, తిమ్మప్పగౌడ్, ఈరన్నగౌడ్, రవికుమార్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, ఎల్లగౌడ్, ఆంజనేయులుగౌడ్, గురుస్వామిగౌడ్, టైలర్ ఆంజనేయులుగౌడ్, కేశన్నగౌడ్, పి. నాగరాజుగౌడ్, తిమ్మప్పగౌడ్, మల్లన్నగౌడ్, ఎల్లగౌడ్, నర్సింలుగౌడ్‌లతో పాటు మరికొంతమంది ఆ పార్టీలకు గుడ్‌బై చెప్పి తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చేందుకు బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్, జడ్పీటిసి రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్నగౌడ్, నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

# సత్యాగ్రహం విజయవంతం చేయండి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 2,3 తేదీలలో 30 గంటల సత్యాగ్రహం విజ యవంతం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక నేతలు ఎం. నారాయణ, గాజుల లక్ష్మినారాయణ, అశోక్, శంకర్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ ఈనెల 2,3 తేదీలలో 30 గంటల సత్యాగ్రహం నిర్వహిస్తున్న ప్రజలు, విద్యావంతులు, సంఘాలు, పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. పాలమూరు అధ్యయన వేదిక గత పది సంవత్సలుగా అనేక సందర్భాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తీర్మాణాలతో, లేఖలతో అనేక సభలు, సమావేశాలు ఉద్యమాల ద్వారా తెలియజేశామన్నారు. అయినప్పటికి తెలంగాణకు న్యాయంగా పంపిణీ చేయాల్సిన కృష్ణా నీటిని రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు కావస్తున్నా పంచడం లేదన్నారు.2021 జులై నెలలోఒక గెజిట్ తెచ్చిఏకంగా రాష్ట్రంలోని నదులను, వాటిపై నిర్మాణం జరిగిన ప్రాజెక్టులను రాష్ట్ర అధికార పరిధి నుంచి కేంద్ర అధికార పరిధిలోనికి తీసుకున్నారన్నారు. ఈ అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును జాతీయ స్కీమ్‌గా చేపట్టి మహబూబ్‌నగర్ జిల్లా కరువు, వలసలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని, స్వర్గీయ సుష్మాస్వరాజ్, ప్రస్తుతం కేంద్ర మంత్రులు అమిత్‌షా, స్వయంగా ప్రధానమంత్రి నరెంద్రమోడీ ఆమె ఇచ్చి రెండు దఫాలు అధికారం చేపట్టారు. అయినప్పటికి హామీలు నీటిమీది రాతలుగా తేలిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ పథకాన్ని మూడు సంవత్సరాలలోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేటివరకు సగం పనులు పూర్తి కాలేదన్నారు. అంతేకాక దీనిలో చివరి ప్రాజెక్టు లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు పీడిత ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. హామీలను మరిచి అవమానాలకు గురి చేశారన్నారు. ఈ సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన పరిష్కారం లేదని, గడిచిన 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. దీంతో చాలా కుటుంబాలు వీధిన పడ్డాయని,మద్యంతో వివిధ రూ పాలలో పోగు చేసుకున్న డబ్బుతో సమాజంలో హింస పెరుగు తుందన్నారు. ప్రభుత్వం డబ్బుకు ప్రాధాన్యతనిస్తుందని, ప్రజల ప్రాణాలను చూడడం లేదని మేము మద్య నిషేధం కోసం పోరాటం 10 సంవత్సరాల కాలంల రైతుల, నిర్వాసితుల, కవుల రైతుల సమస్యలు న్యాయం పరిష్కారం కాలేదన్నారు. కుమ్మెర అనంత అల్లాజి మరణం ఉదాహరణగా వారు పేర్కొన్నారు. శ్రీశైలం, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ స్కీం నిర్వాసితులకు నష్ట పరిహారం న్యాయంగా ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని, పైగా వారిని వేధించడం కొనసాగించారన్నారు.ప్రతి నిర్వాసిత కుటుంబానికి భూమి, ఉపాధి, ఉద్యోగం ఇస్తామని చెప్పి పనులు పూర్తి చేసుకున్నారన్నారు. ప్రస్తుతం నిర్వాసితులకు న్యాయం జరగలేదని వారు పేర్కొన్నారు. పట్టణ ఉపాధి హామీ చట్టం, ఆ ఉద్యోగహక్కు చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. సత్యాగ్రహం శిబిరంలో డిమాండ్ల పత్రం విడుదల చేస్తామని, రెండు నెలల్లో డిమాండ్ల సాధనకు, రాజకీయ పార్టీలు వాటిని తమ ప్రణాళికలో చేర్చాలని ప్రచారం చేస్తామన్నారు. అక్టోబర్ 2 ఉదయం 10గం.ల నుండి 3గం.లు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు 30 గంటల పాటు జరిగే సత్యాగ్రహ శిబిరంలో పాల్గొనాలని వారు కోరారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినోత్సవం

**మూసాపేట,సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మూసాపేట నుండి నిజాలపూర్ గ్రామం వరకు పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీ మండల యువకులు నిర్వహించారు.ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భం గా నిజాలపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలు కేక్ కట్‌చేశారు. కార్య కర్తలు, నాయకులు ఎమ్మెల్యే ఆల వెం కటేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఎస్.బస్వరాజ్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు బట్టలు పంపిణీ : దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మూసపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మినరసింహ యాదవ్ మహబూబ్‌నగర్ ఏనుగొండ అనాథ ఆశ్రమం లోని అనాథ పిల్లలకు బట్టలు, బ్యాగులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, రఘుపతిరెడ్డి,శేఖర్,రవి, వెంకటేశ్వర్‌రెడ్డి,కృష్ణయ్యగౌడ్,బాలనాగయ్య,ఆంజనేయులు, కేశవులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల

మండల పరిధిలోని నిజలాపూర్ గ్రామంలో వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. రూ. 22 లక్షలతో నిర్మించిన 30 వేల లీటర్ల వాటర్ ట్యాంకును శనివారం జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో





దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిపి గుపని కళావతి కొండయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినరసింహయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీఆంజనేయస్వామి రథోత్సవం



**చిన్నచింతకుంట, సెప్టెంబరు30 ప్రభాతవార్త:** మండలంలోని లాల్ కోట గ్రామంలో దేవామూర్తుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ ఉత్సవలలో శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం, శివాలయంలో అగ్నిగుండం ప్రధాన ఘట్టమైనవి. ఈ పూజా కార్యక్రమాలలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. శుక్ర వారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవానికి అందమైన పూలతో అలంకరించారు. రథంలో ఆంజనేయస్వామి పటాన్ని ఉంచి వేద పండితుల పూజల అనంతరం స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి భక్తు ల గోవింద నామస్మరణలతో శివాలయం వద్దకు స్వామివారి రథాన్ని తీసుకొచ్చారు. వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో నందికోళ్ల సేవను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఊకచెట్టువాగు వరకు స్వామివార పల్లకిసేవ కొనసాగింది. సాయంత్రం స్వామివారికి పెద్దమంగళహారతితో దేవతా మూర్తుల ఉత్సవాలు పరిసమాప్తి అయ్యాయని భజన సభ్యులు తెలిపారు.

**భక్తులకు ఉచిత అన్నదానం:** మూడు రోజుల పాటు జరిగిన దేవతా మూర్తుల ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు గ్రామ వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదానాన్ని చేశారు. భక్తులకు అన్న దానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని వాల్మీకి సేవా సంఘం సభ్యులు తెలిపారు.దేవతామూర్తుల ఉత్సవాలు, ప్రశాంతంగా ముగి శాయని భజనమండలి సభ్యులు తెలిపారు.

## అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి

### పొర్లు దండలతో నిరసన



**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** అంగన్‌వాడి ఉద్యోగుల 19వ రోజు సమ్మెలో సిఐటియు జిల్లా కన్వీనర్ గోవిందరాజ్ పాల్గొని మాట్లాడారు. మక్తల్ ప్రాజెక్టులోని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్, మినీ టీచర్స్ నిరవదిక సమ్మెలో భాగంగా సెంటర్లకు తాళాలు వేసి సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో పాల్గొన్నారు. వినూత్నంగా పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జమున,ఉపాధ్యక్షురాలు యశోద, సహాయ కార్యదర్శులు మంజుల, శ్రీలత, రాధిక, ఎన్. భాగ్యలక్ష్మి, గిరిజ, సుకన్య, సునిత, మల్లమ్మ, భాగ్యమ్మ,సురేఖ, వెంకటమ్మ, మిని టీచర్ లింగమ్మ, రేవత, శ్రీలత, కె. చంద్రకళ, మణెమ్మ, రామేశ్వరి, ముంతాజ్‌బేగం పాల్గొన్నారు.

## కరెంటు, క్రాఫ్ట్ మెటీరియల్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వితరణ



**లింగాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కావేటి శ్రీనివాసులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి కావడంతో శనివారం పాఠశాలకు రూ. 50 వేలు విలువ చేసే కరెంటు, క్రాఫ్ట్ మెటీరియల్స్,రూ.10 వేలునగదు అంద జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది వినతి మేరకు పాఠశాలకు కరెంటు, క్రాఫ్ట్ మెటీరియల్స్ అందజేశారు. వారిని పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు బి. శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విజయవంతమైన కేటీఆర్ భారీ బహిరంగ సభ..!

మొదటి పేజీ తరువాయి..

పాల్గొన్నారని అన్నారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల అవరణంలో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీవి స్కీములు కాంగ్రెస్ వి స్కాములు, కాంగ్రెస్ అంటే కనీళ్లు,బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు, కాంగ్రెస్ అంటే మైగ్రెషన్ బీఆర్ఎస్ అంటే ఇరిగేషన్, కాంగ్రెస్ పార్టీవీ వారంటే లేని గ్యారంటీలు,కాంగ్రెస్ పార్టీ ఐసీయూలో ఉన్నదని అన్నారు.కాంగ్రెస్ ను నమ్ముకుంటే 24 గంటల కరంటు పోయి 3 గంటల కరంటు రావడం ఖాయమన్నారు.పాలమూరుకు వస్తున్న మోడీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వాలన్నారు.కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 575 టీఎంసీల కేటాయించాలన్నారు.తెలంగాణ అంటే మోడీకి ఎందుకు కక్ష్య అని నీలదీశారు.వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కోసం రెండుసార్లు తీర్మానం పంపినా పట్టించుకోలేదన్నారు.

## పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి : మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ఏ చిన్న అవకాశం దొరికినా తెలంగాణపై విషం చిమ్మే ప్ర ధాని మోడీకి పాలమూరుపై పాదం మోపే అర్హత లేదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ దుయ్యబ ట్టారు.భూత్పూర్‌రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో ఆయన ప్రసం గించారు. ఇప్పుడు ప్రధాని పాల్గొంటున్న బహిరంగ సభ వేదికగానే పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తా మని ప్రకటించారని, ఆహామీ నెరవేర్చకుండానే ఇప్పుడు మరోసారి ఇక్కడికి ఏం మొహం పెట్టుకుని వస్తున్నారో చె ప్పాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే ఈ గడ్డపై అడుగు పెట్టాలన్నారు. కులం, మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా ప్రశాంతంగా ఉన్న పాలమూరును అల్లకల్లోలం చేసేందుకు వస్తున్నారా మోడీ అని ప్రశ్నించారు.పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని అడిగిన సందర్భంలో ఇకపై ఏ ప్రాజెక్టకు కూడా జాతీయ హోదా ఇవ్వబోమని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన బిజెపిసర్కారు వెంటనే తెలంగాణకు ఎగువన ఉన్న కర్ణాట కలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు మాత్రం జాతీయ హోదా ఇ చ్చిందన్నారు. చీకట్లో తెలంగాణ ఏర్పాటు చేశారని, తల్లిని చంపి బిడ్డకు జన్మనిచ్చారని ఇలా అనేక విధాలుగా మోడీ ఈ ప్రాంతంపై అక్కసును వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఇటీవ లే పార్లమెంట్‌లోను తెలంగాణ పుట్టుకపై మోడీమరోసారి విమర్శలు చేశారు. తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించిన వ్యక్తికి ఈ గడ్డపై ఏం పని అని ప్రశ్నించారు. సమైక్య రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తి చేసిసాగు, తాగునీరు అందించిన ఘనత మాదిఅన్నారు. కానీ ప్రజల సమక్షంలో జాతీయ హోదా హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర మీదని ఆరోపించారు.దేశవ్యాప్తంగా 157మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన బిజెపి సర్కారు తెలంగాణకు ఒక్కటంటే ఒక్క మెడి కల్ కాలేజీ కూడా ఇవ్వకుండా తీవ్రఅన్యాయం చేశారనిమంత్రి ఫైరయ్యారు. పార్లమెంట్ సాక్షిగా మిషన్ కాకతీ య, మిషన్ భగీరథ పథకాలను మీరే మెచ్చుకుంటారు. రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రులంతా ఇక్కడి పథకాలను పొగుడుతారు. బయటకు వచ్చి కెసిఆర్‌ను తిడతారు. ఇదేనా మీ ద్వంద్వనీతిఅని ప్రశ్నించారు.భాజపాపాలిత 19 రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న ఒక్కపథకం అయి నా అమలు అవుతున్నాయా చెప్పాలన్నారు. ఈ గడ్డపై కాలు పెట్టేముందు ప్రధానమంత్రి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో తీర్మాణం చేసిన బిసి,ఎస్సీ తదితర బిల్లులకు ఆమోదం తెలపాలని మంత్రి డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏర్పడిన వ్పటినుండి పెండింగ్‌లో ఉన్న కృష్ణాజలాల పంపిణీ కూ డా త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్ గౌడ్,జడ్పీ వైస్‌ఛైర్మన్ యాదయ్య,మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్,బిఆర్ఎస్‌వి రాష్ట్రఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, రాములు,ఎంపిపి బాలరాజు,తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయా లని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యద ర్శి పరమేశ్వర ఆచారి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రైతులు తీసుకున్న క్రాఫ్ లో న్ రుణాలను లక్ష రూపాయల వరకు రుణ మాఫీ చేస్తామని చెప్పిన నేటికి పూర్తిగా అమలు నోచుకోవడం లే దని ఆరోపించారు.గతంలో కొందరి రైతులకురూ.25 వేల నుం చి రూ.50 వేల వరకు మాఫీ అయినా,ఆగస్టు నెలలో లక్ష రూపాయలు వరకు మాఫీ చేస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.నేటికి చాలామంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో తీవ్ర నిరాశతో వున్నారన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి 2018 సంవత్సరం అప్పు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.